క్రిందికి వస్తారని బైబిలు బోధిస్తున్నది. ఆ సమయం చాలా సమీపంలోనే ఉన్నది. విశ్వాసుల రూపాంతరము అనగా రాప్చర్ 2011వ సంవత్సరం మేనెల 21వ తారీఖున జరుగనున్నదని, పిమ్మట 2011వ సంవత్సరం అక్టోబరు నెల 21న ఈలోకం ఉనికిని కోల్పోనున్నదని తెలుపునట్టి బైబుల్ సంబంధిత నిదర్శనం చాలా ఉంది. దయచేసి, కాలాక్రమాన్ని గురించి, లోకాంతం యొక్క తీర్పును గురించి అతిగొప్ప బైబులుసమాచారాన్ని అందించేటువంటి "కాలానికి అంతం ఉంది" (Time Has An End) మరియు "మనం దాదాపు అక్కడే ఉన్నాము"(We Are Almost There) అనే గ్రంథాలకోసం ఫ్యామిలీ రేడియోని సంప్రదించగలరు.

*నా కోపాగ్ని రగులుకొనును. పాతాళాగాధము వరకు అది దహించును. అది భూమిని, దాని పంటను కాల్చును; పర్వతముల పునాదులను రగులబెట్టును. వారికి ఆపదలను విస్తరింపజేసెదను. వారిమీద నా బాణములన్నిటిని వేసెదను. వారు కరువుచేత క్షీణించుదురు. మంటచేతను, క్రూరమైన హత్యచేతను హరించి పోవుదురు. బురదలో ప్రాకు పాముల విషమును, మృగముల కోరలను వారి మీదికి రప్పించెదను.*
**ద్వితీయోపదేశకాండము 32: 22-24**

*ధర్మమునాచరించువారికి కీడేమియు సంభవింపదు; సమయము వచ్చుననియు న్యాయము జరుగుననియు జ్ఞానులు మనస్సున తెలిసికొందురు. ప్రతి సంగతిని విమర్శించు సమయమును ఏర్పడియున్నది. లేనియెడల మనుష్యులు చేయుకీడు బహుభారమగును* **ప్రసంగి 8:5-6**

**ప్రశ్న 4: ఓహ్! విషయాలు మరీ అంత చెడ్డగా లేవు. దేవుడు అనుకొంటున్నది, ఆయన మనుష్యుని నాశనంచేసి భూమిని దహించివేస్తాడేనం కాదు. అలా చేస్తాడంటారా?**

**జవాబు:** ఈలోకాన్ని 5నెలలపాటు అక్షరాలా నరకంగా మార్చినపుడు, అది నిజంగా ఒక అతిభయంకరమైన సమయం, అని దేవుడు చెప్తున్నాడు. ఆ తర్వాత ఆయన ఈభూమిని, ఈభూమిలో నున్న సమస్తాన్ని అగ్నితో నాశనం చేస్తాడు.

*మరియు వారిని చంపుటకు అధికారము ఇయ్యబడలేదు గాని అయిదు నెలల వరకు బాధించుటకు వాటికి అధికారము ఇయ్యబడెను. వాటివలన కలుగు బాధ తేలు మనుష్యుని కుట్టినప్పుడుండు బాధవలె ఉండును* **ప్రకటనలు 9:5**

*అయితే ప్రభువుదినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆదినమున ఆకాశములు మహాధ్వనితోగతించిపోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమై పోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును* **2 పేతురు 3:10**

*ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్ని గుండములో పడవేయబడెను* **ప్రకటనలు 20:15**

*అలాగే యుగసమాప్తియందు జరుగును. దేవతలు వచ్చి నీతిమంతులలోనుండి దుష్టులను వేరుపరచి వారిని అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును, పండ్లుకొరుకుటయును ఉండును* **మత్తయి 13: 49-50**

*ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై దేవునెరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు; అట్టి వారు ఆయన సముఖమునుండియు, ఆయన ప్రభావమందలి మహిమనుండియు పాఠద్రోలబడి నిత్యనాశనమను దండన పొందుదురు*
**2 థెస్సలొనీకయులు 1: 7-9**

**ప్రశ్న 5: అది భయంకరం. దేవుడు మానవుణ్ణి ఎందుకు నాశనం చేస్తాడు?**

**జవాబు:** ఎందుకంటే, తాను చేసినవాటికి దేవునికి లెఖ్ఖ అప్పచెప్పవలసినవాడుగా మానవుడు దేవునిచేత సృష్టింపబడ్డాడు. దేవుని పరిపూర్ణనీతి పాపానికి మూల్యాన్ని కోరుతున్నది.

*అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు* **రోమా 3:23**

*ఏలయనగా పాపము వలనవచ్చు జీతము మరణము*
**రోమా 6:23**

**ప్రశ్న 6: ఎంత ఘోరం! నాశనాన్నుండి తప్పించుకొనగలుగునట్లు బైబిలు మనకేమైనా ధైర్యాన్ని అనుగ్రహిస్తున్నదా?**

**జవాబు:** అవును. తప్పకుండా. మనకు బదులుగా, మన పాపములకొరకు ఘోరమును, అవమానకరమునైన శిక్షను భరించుటకు మనకు ప్రత్యామ్నాయంగా ఒకరున్నారు. ఆయన మరెవరో కాదు, ఆయన, తాను ఎవర్నైతే రక్షించడానికి వచ్చాడో వారందరి తరపుగా దేవుని ఉగ్రతను భరించుటకు యేసుక్రీస్తుగా ఈ లోకానికి వచ్చినట్టి స్వయంగా దేవుడే.

*మనమందరము గొఱ్ఱలవలె త్రోవ తప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మనయందరి దోషమును అతని మీద మోపెను* **యెషయా 53: 6**

*మన అతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను. అతడు మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది* **యెషయా 53: 5**

*నా కియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను. సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను*
**1 కొరింథీయులు 15: 3-4**

*ఎందుకనగా, మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను*
**2 కొరింథీయులు 5:21**

**ప్రశ్న 7: అంటే మీరు చెప్పేది, క్రీస్తు నాకు మారుగా అంటే నా పాపాలకు ఆయన శిక్షనొందినవాడైనప్పుడు ఇక నేను నాశనం అవ్వడాన్ని గూర్చి చింతించనవసరం లేదు, అంటారు. ?!**

**జవాబు:** అవును, అంతే! నేనుగనుక రక్షింపబడినట్లైతే, క్రీస్తు నాకు మారుగా నాపాపాలకు పరిహారం ఇప్పటికే చెల్లించియున్నాడు.

*కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగల వాడు. కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడుగానీ దేవుని ఉగ్రత వాని మీద నిలిచియుండును* **యోహాను 3: 36**

**ప్రశ్న 8: అయితే, ఆయనను విశ్వసించడమంటే ఏమిటి? క్రీస్తే రక్షకుడు అని బైబిలు చెప్పేదంతా అంగీకరించినట్లైతే, నేను నాశనంగాకుండా శాశ్వతంగా రక్షింపబడ్డాననా?**

**జవాబు:** క్రీస్తును విశ్వసించడం అంటే, అది బైబిలు సత్యాలను మనసులో అంగీకరించడం కంటే, ఎన్నోరెట్లు మించినటువంటిది. బైబిలు యొక్క సమస్తమైన ఆజ్ఞలకి విధేయత చూపాలనే నిజమైన కోరిక ఒకటి నాలో నిరంతరం కొనసాగుతూ ఉందని దాని అర్థం. అంతేకాదు, దాని అర్థం, బైబులు మొత్తం, నాకు దేవుని ధర్మశాస్త్రమనే నమ్మకానికి వచ్చానని.

ఈ విధంగా, బైబిలులో దేవుడు బోధించినట్లు నేను జీవించుచున్నప్పుడు, నేను మిక్కిలి సంతోషంగా ఉన్నట్లు కనుగొంటాను.

*మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల దీని వలననే ఆయనను ఎఱిగియున్నామని తెలిసికొందుము* **1యోహాను 2: 3**

*ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగానుండనేరడు; అతడు ఒకని ద్వేషించి, మరియొకని ప్రేమించును; లేదా ఒకని పక్షముగానుండి, మరియొకని తృణీకరించును. మీరు దేవునికిని, సిరికిని దాసులుగా ఉండనేరరు* **మత్తయి 6: 24**

**ప్రశ్న 9: నేను నాశనాన్నుండి తప్పించుకోవటానికి యేసుక్రీస్తుద్వారాతప్ప మరే యితర మార్గమూ లేదని మీరుచెప్తున్నారా? మరైతే ఇతర మతాల సంగతేమిటి? వాటిని అనుసరించేవారు గూడా నాశనం చెయ్యబడతారా?**

**జవాబు:** అవును. తప్పకుండా. మన పాపాలకు దేవుడు మనలనే బాధ్యులుగా ఎంచుతున్నందున, వారు ఈ వాస్తవాన్నుండి తప్పించుకొనలేరు. మనపాపాలకు మనమే మూల్యం చెల్లించాలని దేవుడు కోరుచున్నాడు. ఇతర మతాలు, అలాగే యేసుక్రీస్తు నామమును వాడుకొంటున్న అనేకులతో సహా, తమను అనుసరిస్తున్నవారి పాపములను మోయు ప్రత్యామ్నాయాన్ని అందివ్వలేవు. క్రీస్తు ఒక్కడు మాత్రమే మనదోషాన్ని, అవమానాన్ని భరించి మనల్ని రక్షించగలిగినవాడు. కాబట్టి, ప్రతియొక్కరు తమ మతాలను విడిచి బైబుల్ని మాత్రమే విశ్వసించాలి.

*దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే. ఆయన క్రీస్తు యేసను నరుడు* **1తిమోతి 2:5**

*మరి ఎవనివలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను*
**అపో.కార్యాలు 4: 12**

*యేసు- నేనే మార్గమును, సత్యమును, జీవమును; నాద్వారానే తప్ప, ఎవడును తండ్రియొద్దకు రాడు* **యోహాను 14: 6**

**ప్రశ్న 10: నాకిప్పుడు చాలా నిరాశగా ఉంది. నేను నాశనంగావింపబడటం నాకిష్టంలేదు. రక్షింపబడడానికి నేనేంచెయ్యగలను?**

**జవాబు:** నాశనాన్నుండి తప్పించుకొనుటకు నీకుగా నీవు చేయగలదేదీలేదు. బైబిలు సెలవిచ్చునది ఏమనగా, దేవుడు మాత్రమే నిన్ను రక్షించగలడు. దేవుడు తాను రక్షించదలచినవారి జీవితాలకు, వారిహృదయాలకు దైవవాక్యాన్ని (బైబులును) వర్తింపజేయటం ద్వారా రక్షణ అనే గొప్పఅద్భుతాన్ని చేస్తాడు. రక్షింపబడ్డ ఆ వ్యక్తియొక్క జీవితంపైన ఈ రక్షణ అనే అద్భుతం యొక్క ప్రభావం వల్ల అతడు దేవునిపట్ల, బైబులుపట్ల ప్రేమగలిగి ఉంటాడు. దేవుని ధర్మశాస్త్రమైన బైబిలుకు విధేయత చూపునప్పుడు అతడు అత్యంత ఆనందాన్ని పొందుతాడు. కాబట్టి, ఒకవ్యక్తి నిజంగా రక్షిపబడాలని ఆశించినట్లైతే, ఆవ్యక్తి శ్రద్ధగా బైబిలు చదవటానికి, వినటానికి అధిక సమయాన్ని వెచ్చించాలి.

*కాగా వినుటవలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తునుగూర్చిన మాటవలన కలుగును* **రోమా 10:17**

*మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీవలన కలిగినది కాదు. దేవుని వరమే* **ఎఫెసీ 2: 8**

*అప్పుడు లూదియయను దైవభక్తిగలయొక స్త్రీ వినుచుండెను. (ఆమెకు సువార్త అందించినది, పౌలు). ప్రభువు ఆమె హృదయమును తెరచెను* **అపో.కార్యములు. 16: 14**

**ప్రశ్న 11: మీరెల్లప్పుడూ బైబిలు గురించి ప్రస్తావిస్తుంటారు. బైబిలు అంత ముఖ్యమైనదా?**

**జవాబు:** బైబిలు అనునది ఈ ప్రపంచములో అత్యంత ముఖ్యమైన గ్రంథము. కారణం, అది మానవజాతి కొరకైన దేవుని ధర్మశాస్త్రము. బైబులును చదువుట లేదా వినుటద్వారా, దేవుడు రక్షింపగల ప్రదేశంలో అతడు ఉంటున్నాడు, దేవుడు ఆ వ్యక్తిని రక్షింపనుద్దేశించినట్లైతే. పైగా, దేవునిగూర్చిన అద్భుతమైన, అతిగొప్ప సత్యాలను గురించి, ఆయన యొక్క ఉగ్రత గురించి, ఆయన యొక్క రక్షణప్రణాళికనుగురించి కూడా అతడు తెలుసుకొంటాడు. ఫలితంగా, అతడు దేవుని స్వరాన్ని వింటున్నాడు. ఎందుకంటే, పరిశుద్ధగ్రంథమునకు దేవుడే కర్తగాబట్టి, తన వాక్యము అనగా బైబులు ద్వారా దేవుడు అతనితో మాట్లాడుచున్నాడు.

*యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అది ప్రాణమును తెప్పరిల్లజేయును. యెహోవా శాసనము నమ్మదగినది. అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును*
**కీర్తనలు 19: 7**

*యెహోవా ధర్మశాస్త్రమునసరించి నిర్దోషముగా నడచుకొనువారు ధన్యులు* **కీర్తనలు 119: 1**

*కాగా వినుటవలన విశ్వాసము కలుగును.; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును* **రోమా 10:17**

*సమయము సమీపించినది గనుక ఈ ప్రవచనవాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు* **ప్రకటనలు 1:3**

**ప్రశ్న 12: దేవుడు నన్ను కరుణించి రక్షింపగలుగునట్లు నేను ప్రార్థింపను వీలగునా?**
**జవాబు:** అవును, తప్పకుండా, దేవుడు గొప్ప కనికరము గలవాడు. అందుచేతనే మనము ఆయన కనికరము కొరకు మరియు రక్షణ కొరకు వేడుకొంటూ, మనవిచేస్తూ, మనం పాపాత్ములమనీ, ఆయన ఉగ్రతకు పాత్రులమనీ ఒప్పకొంటూ, ప్రార్థించవచ్చనీ మరియు ప్రార్థించి తీరాలనీ బైబిలు సెలవిచ్చుచున్నది. అయితే మనం రక్షింపబడునట్లు ఇది చేయలేదు, కానీ రక్షణ పొందాలనే మనయొక్క బలమైన కోరిక దేవునికి తెలుసుననే నిశ్చయత మనకుంటుంది.
*అయితే సుంకరి దూరముగా నిలుచుండి ఆకాశము వైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు- దేవా పాపినైన నన్ను కరుణించుమని పలికెను* **లూకా 18: 13**

**ప్రశ్న 13: నేను చర్చ్ కు హాజరు కావాలా?**
**జవాబు:** ఎంతమాత్రము వెళ్ళకూడదు. యేసు సిలువపై మరణించిన తర్వాత, దాదాపు 2000 సంవత్సరములవరకు, ఆయనను విశ్వసించినవారు, వీలగునంతవరకు, సంఘ సభ్యులుగా ఉండవలసినదని బైబిలు తెల్పుచున్నది. అయితే, ఇప్పుడు బైబిలు ద్వారా నేర్చుకొను విషయము ఏమనగా- సంఘపరిచర్యద్వారా దేవుడు ఇకపై మనలను రక్షించడం లేదు. సంఘయుగము సమాప్తమైపోయింది.
వాస్తవానికి, దేవుడు తన ధర్మశాస్త్రమైన బైబిలులో నిజమైన విశ్వాసులు సంఘాలను వదిలివేయాలని ఆజ్ఞాపిస్తున్నాడు. ఎందుకనగా, ఒక ప్రక్క దేవుడు ప్రపంచాన్ని తీర్పు దినమునకై సిద్ధం చేస్తుండగానే, మరోప్రక్క సమస్త స్థానిక సంఘాలపై దేవునియొక్క న్యాయమైన తీర్పు నిలిచి ఉంది.
*కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయ వస్తువు పరిశుద్ధ స్థలమందు నిలుచుట మీరు చూడగానే- చదువువాడు గ్రహించుగాక- యూదయలో (స్థానిక సంఘములలో) ఉండువారు కొండలకు (క్రీస్తునొద్దకు) పారిపోవలెను*
**మత్తయి 24: 15-16**
*తీర్పు దేవుని ఇంటియొద్ద (స్థానిక సంఘములయొద్ద) ఆరంభమగు కాలము వచ్చియున్నది. అది మనయొద్దనే ఆరంభమైతే, దేవుని సువార్తకు అవిధేయులైన వీరి గతి ఏమగును?*
**1పేతురు 4: 17**
మనం తప్పక గుర్తుంచుకొనవలసినదేంటంటే, మనము చర్చిద్వారాగాని పాస్టరుద్వారాగాని యాజకునిద్వారాగాని నీటి బాప్తిస్మముద్వారాగాని లేక ప్రభు సంస్కారముద్వారాగాని రక్షింపబడలేము. ప్రభువైన ఏసుక్రీస్తు ఒక్కడే మనలను రక్షింపగలవాడు. బైబిలు బోధించునది ఏమనగా, ప్రస్తుతం అంత్యకాలానికి అతి సమీపముగానున్న ఈ సమయాన ఒక గొప్ప జనసమూహాన్ని దేవుడు రక్షిస్తున్నది సంఘముల వెలుపట.
*అటు తరువాత నేను చూడగా- ఇదిగో, ప్రతి జనములోనుండియు ప్రతి వంశములోనుండియు ప్రజలలోనుండియు ఆయా భాషలు మాటలాడు వారిలో నుండియు వచ్చి; యెవడును లెక్కింపజాలని ఒక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్న వారై, ఖర్జూరపు మట్టలు చేతపట్టుకొని సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్ల ఎదుటను నిలువబడి;* **ప్రకటనలు 7: 9**
మీరు ఫ్యామిలీ రేడియోనుండి ఉచితముగా "*సంఘయుగాంతము మరియు ఆ తరువాత*" (The End of the Church Age and After), "మంచి గోధుమలు మరియు గురుగులు" (Wheat and Tares) అనే పుస్తకములను ఉచితముగా పొందవచ్చును. అవి మనం సంఘయుగాంతము వద్దకు వచ్చియున్నామని చూపించేటువంటి బైబిలుకు సంబంధించిన ఎంతో సమాచారాన్ని మీకందిస్తాయి.

**ప్రశ్న 14: దేవుడు మనుష్యులను ఎట్లు రక్షించునో దయచేసి నాకు మరి ఎక్కువగా తెలుపగలరు.**
**జవాబు:** యోహాను సువార్త 11వ అధ్యాయములో బైబిల్ ఒక గొప్ప ఉదాహరణ ఇస్తుంది. మనలను రక్షించు సమస్తమైన కార్యాన్ని దేవుడు మాత్రమే చేస్తాడు. నాలుగు రోజులక్రితం చనిపోయిన లాజరు అనే వ్యక్తికి యేసు బ్రతికించాడు. ఆయన లాజరు సమాధికి వెలుపల నిలుచుని, □లాజరు! వెలుపలికి రా□ అని ఆజ్ఞాపించాడు. నిజానికి సమాధి లోపల కంపుగొడుతున్న ఆ ప్రేతము ఆయన స్వరాన్ని వినజాలదు, విధేయత చూపజాలదు.
అయినప్పటికీ లాజరు దేవుని ఆజ్ఞను విన్నాడు, సజీవంగా సమాధి వెలుపలికి వచ్చాడు.
ఇది ఎలా సంభవించింది? ఎలాగంటే, చనిపోయిన లాజరును వెలుపలికి రమ్మని ఆజ్ఞాపించినప్పుడు యేసు ఆత్మరూపంలో లాజరు సమాధిలో ప్రవేశించి కంపుగొట్టుచున్న అతడి శవానికి భౌతికజీవాన్ని, చెవులకు వినే జ్ఞానాన్ని, క్రీస్తు ఆజ్ఞకు విధేయత చూపే చిత్తాన్ని, శక్తిని కలుగజేశాడు.
రక్షణ పొందక ముందు మనం ఆధ్యాత్మికంగా మృతులమని బైబిలు తెల్పుచున్నది. అయినప్పటికీ దేవుణ్ణి వెదకమని, విశ్వసించమని, పశ్చాత్తాపపడమని దేవుడు మనకు ఆజ్ఞాపిస్తున్నాడు. ఏదిఏమైనప్పటికీ చనిపోయిన లాజరు సమాధినుండి బయటకు రమ్మన్న క్రీస్తు ఆజ్ఞకు విధేయత చూపడం ఎంతటి అసాధ్యమైన కార్యమో, ఆధ్యాత్మికంగా మృతుడైన వ్యక్తికి `రక్షణ కొరకై యేసును విశ్వసించమన్న దైవాజ్ఞకు విధేయత చూపడంగూడా అంతటి అసాధ్యమైన కార్యమే.
*నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని ఎవడును నాయొద్దకు రాలేడు. అంత్యదినమున నేను వానిని లేపుదును*
**యోహాను 6: 44**
అదేవిధంగా, రక్షింపబడడం కోసరం, విశ్వసించమని, పశ్చాత్తపపడమని మనలకు ఆజ్ఞాపిస్తూ, దేవుడు తానెవరినైతే రక్షించాలని యోచించాడో, వారిలో, యేసును రక్షకుడిగా విశ్వసించడం మొదలుపెట్టే వారున్నారు. దేవుని చిత్తాన్ని నెరవేర్చినప్పుడు గొప్ప ఆనందాన్నిపొందేవారున్నారు. రక్షింపబడ్డారనడానికి వారి జీవితాలలో నిదర్శనం ఉంది. విశ్వసించమని దేవుడు ఆజ్ఞాపించినపుడు, దేవుడు వారి జీవితాలలో ప్రవేశించి వారిని రక్షించడం వల్లనే, ఇది జరుగుతుంది. ఆయన వారిని రక్షించాడు కాబట్టే, వారు తాము యేసును విశ్వసించామని తెలుసుకొన్నారు. ఇప్పుడు పాపం అనేది వారికి ఎంతో అయిష్టమని వారు తెలుసుకున్నారు. రక్షింపబడడానికై దేవుడు వారిని ఎన్నుకొన్నాడని మనం తెలుసుకొంటున్నాం. వారు సువార్త వినుచున్నప్పుడు, ఆ దేవుని వాక్యాన్ని దేవుడు వారి జీవితాలకు అన్వయించాడు కాబట్టి, వారు రక్షణ పొందారు. ఒకవేళ నీవు గనుక ఇంకా రక్షణ పొందనట్లైతే, బైబిలు శ్రద్ధగా విను. జాగ్రత్తగా, ప్రార్థనాపూర్వకంగా బైబిల్ని చదువు, పఠించు. దేవుడు తన ధర్మశాస్త్రమైన బైబిలు ద్వారా నిన్ను పిలుచుచున్నందున నీవుగూడా రక్షణ పొందగలవేమో.
*దేశములో సాత్వికులై ఆయన న్యాయవిధుల ననుసరించు సమస్త దీనులారా, యెహోవాను వెదకుడి; మీరు వెదకి వినయముగలవారై నీతిని అనుసరించినయెడల ఒకవేళ ఆయన ఉగ్రతదినమున మీరు దాచబడుదురు* **జెఫన్యా 2:3**

**నీవు ఎంత భయంకరంగా జీవించినప్పటికీ, ఎంతటి ఘోరమైన పాపాలు చేసినప్పటికీ దేవుని కనికరము చొప్పన నీవు కూడా రక్షణ కొరకై దేవునిచేత ఎన్నుకొనబడి ఉండడానికి అవకాశం ఉంది. ఇది పూర్తిగా సాధ్యమే.**

ఏది ఏమైనప్పటికీ, దేవుడు ప్రతి కార్యాన్నీ తన కాలానుసారంగా చేస్తున్నాడని గుర్తుంచుకోండి. కాబట్టి, బైబిల్ని అభ్యసించడం కొనసాగిస్తూ దేవుని కొరకు కనిపెట్టుకొని ఉండాలి.
*నరులు ఆశ కలిగి యెహోవా అనుగ్రహించు రక్షణ కొరకు ఓపికతో కనిపెట్టుట మంచిది* **విలాపవాక్యములు 3: 26**
*నా రక్షణకు నా మహిమకు దేవుడే ఆధారము. నా బలమైన ఆశ్రయ దుర్గము, నా ఆశ్రయము దేవునియందే ఉన్నది. జనులారా, ఎల్లప్పుడు ఆయనయందు నమ్మికయుంచుడి. ఆయన సన్నిధిని మీ హృదయములు కుమ్మరించుడి. దేవుడే మనకు ఆశ్రయము*
**కీర్తనలు 62: 7-8**

**దేవుడు మీపై కనికరముంచి అంత్యనాశనమునుండి మిమ్ములను కాపాడును గాక!**

మా సువార్త కార్యక్రమాల ప్రసారవేళలను తెలుపు ఉచిత కార్యక్రమదర్శినిగాని, మా బైబిలు పాఠశాల (ఇంగ్లీషు) కరస్పాండెన్స్ కోర్సులను గూర్చిన సమాచారాన్నిగానీ లేదా ఉచిత పుస్తకాలు, మరియు ఇతర సమాచారంగానీ పొందగలందులకు ఈక్రింది చిరునామాకు వ్రాయగలరు.

**FAMILY RADIO**
**OAKLAND-CALIFORNIA, 94621**
**USA.**

Email: **international@familyradio.com**
On the Internet: **Http//www.familyradio.com**

**ఫ్యామిలీ రేడియో, ఏవిధమైన చర్చ్ కి సంబంధం లేని బైబిలు సంబంధిత క్రైస్తవ ప్రసారాల పరిచర్య.**

*TELUGU 05-19-08*

# దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడా?

**ప్రశ్న 1: "దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడా?" అని అప్పుడప్పుడు నేను ఆశ్చర్యపడుతుంటాను. ఆయన నిజముగా ప్రేమించే దేవుడే అయితే లోకంలో ఎందుకింత వేదన, దు:ఖము ఉన్నది?**
**జవాబు:** మన బాధలకు, దు:ఖమునకు మన పాపములే కారణమని బైబిలు అనే తన గ్రంథములో దేవుడు వివరిస్తున్నాడు. నిజమే, దైవ గ్రంథములో అనేకమార్లు ఉదహరింపబడిన ఒక వచనమును చదివితే.. లోకమంతటికి దేవుడు తన ప్రేమను వెల్లడిచేయుచున్నాడు.
*దేవుడు లోకమును ఎంతో {ఈవిధముగా} ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవమును పొందునట్లు అనుగ్రహించెను*
[ { }బ్రాకెట్లలో వ్రాయబడిన మాటలు వివరించడం కోసం మాత్రమే ఇక్కడ చేర్చబడినవి] **యోహాను 3:16**
ఏదిఏమైనప్పటికీ, దేవుడు మరి ఎక్కువగా తెలియజేయడమేమనగా:
*భక్తిహీనుల మార్గము యెహోవాకు హేయము. నీతిననుసరించువానిని ఆయన ప్రేమించును* **సామెతలు: 15:9**
*నీతిమంతుల మార్గము యెహోవాకు తెలియును. దుష్టుల మార్గము నాశనమునకు నడుపును* **కీర్తనలు 1:6**

**ప్రశ్న 2: నేనైతే దుర్మార్గుడనుకాను, మంచి వ్యక్తిత్వముగల గుణశీలుడను. తప్పకుండా, జీవితంలో నేను చేసిన చెడుకంటే, నేను చేసిన మంచి కార్యాలే ఎక్కువ. మరి ఈ వచనాలు నాకు ఎట్లు అన్వయింపబడతాయి?**
**జవాబు:** దేవునియొక్క నీతి ప్రమాణమును బట్టి ఎంత గొప్ప నీతిమంతుడైనాసరే, అతడు దేవునిచేత నరకానికి వెళ్ళే ఘోర పాపిగానే చూడబడతాడు. తనకు తానుగా పరలోకానికి వెళ్ళడానికి సరిపడు మంచి ఏ ఒక్కరిలోను లేదని బైబిలు బోధిస్తున్నది. మరోప్రక్క మనందరము పాపులము, దేవుని సముఖంలో దోషులము.
*ఇందునుగూర్చి వ్రాయబడినదేమనగా - నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు; గ్రహించువాడెవడును లేడు; దేవుని వెదకువాడెవడును లేడు* **రోమా3:10-11**
*హృదయము అన్నిటికంటె మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధి కలది. దానిని గ్రహింపగలవాడెవడు?* **యిర్మీయా 17:9**
*ఒకనియెదుట సరియైనదిగా కనబడు మార్గము గలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును* **సామెతలు 14:12**

**ప్రశ్న 3: దేవుని దృష్టిలో నేను అంతటి దుర్మార్గుడనైయున్నప్పుడు, నా పట్ల ఆయన ఏం చేస్తాడు?**
**జవాబు:** లోకాంతసమయంలో దుష్టులందరు ఈలోకమందు నరకము అని పిలవబడు ఒక స్థలములో దేవుని అంత్య తీర్పు